ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 23-10-2026 పేజీలు : 16



# వైద్య సేవలపై ఆరా..

▸రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచనలు..



10 పేజీలో...

# తెలంగాణపై బీజేపీ ప్రత్యేక ఫోకస్

▸నవంబర్‌లో అమిత్ షా, డిసెంబర్‌లో మోదీ!



తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో భారతీయ జనతా పార్టీ తన రాజకీయ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసేందుకు సిద్ధమవుతోంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కేంద్ర పెద్దల పర్యటనలు, భారీ నిరసన కార్యక్రమాలు, ప్రజా సమీకరణతో బీజేపీ తన శక్తిని ప్రదర్శించాలని భావిస్తోంది.

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనలపై రాష్ట్ర బీజేపీలో విస్తృత చర్చ జరుగుతోంది. డిసెంబర్‌లో ప్రధాని మోదీ వరంగల్ పర్యటనకు వచ్చే అవకాశం ఉందని, నవంబర్‌లో అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారని జుఎ భారత్ కథనం పేర్కొంది. ఈ పర్యటనలు రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీకి కీలక మైలేజ్ ఇవ్వనున్నాయి.

వరంగల్‌లో కీలక అభివృద్ధి కార్యక్రమాలు -- మోదీ చేతుల మీదుగా:

డిసెంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్‌కు రానున్నట్లు కథనంలో పేర్కొన్నారు. వరంగల్‌లో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రాధాన్యం సంతరించుకోనుంది. వరంగల్ కేంద్రంగా తూర్పు తెలంగాణ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు కీలకం కానున్నాయి.

11 పేజీలో...

## ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 63పై కమిషనర్ ప్రత్యేక దృష్టి

- డంపింగ్ యార్డు భూములపై కోర్టు కేసుల సమీక్ష..
- రూ.96 కోట్ల ఎస్ఎన్‌డీపీ పనులకు కొత్త ప్రతిపాదనలు
- పెండింగ్ వివాదాల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



12 పేజీలో...

## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### పిల్లలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ (విజన్ ఆంధ్ర)22 : నెరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు.



2 పేజీలో...

## భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



7 పేజీలో...

# రూ.4 లక్షల విలువైన 40 గంజాయి మొక్కలు స్వాధీనం

లిరూ.4 లక్షల విలువైన 40 గంజాయి మొక్కలు స్వాధీనంలి

బోథ్. అక్టోబర్ 22. విజన్ ఆంధ్ర బోథ్ మండలం నిగిని గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం గుర్తించారు. అతని వ్యవసాయ భూమిలో పత్తి పంట మధ్యలో పెంచుతున్న 40 గంజాయి మొక్కలను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిగిని గ్రామానికి చెందిన లక్ష్మన్ మడావి (51) తనకు గంజాయి తాగే అలవాటు ఉండటంతో గంజాయి కొనుగోలు చేసి వినియోగించిన అనంతరం మిగిలిన గంజాయి నుంచి విత్తనాలను సేకరించినట్లు విచారణలో వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన వ్యవసాయ భూమిలో పత్తి పంట మధ్యలో ఎవరికీ తెలియకుండా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. మొత్తం 40 గంజాయి మొక్కలు గుర్తించారు. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000 చొప్పున మొత్తం రూ.4 లక్షలుగా అంచనా వేశారు. గంజాయి సాగు, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని బోథ్ సీఐ డి. గురుస్వామి హెచ్చరించారు. గంజాయి సాగు చేసే వారికి ప్రభుత్వ పథకాలు



అందకుండా సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ ఘటనపై బోథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ
## – ఐదువేల ఆర్థిక సాయం

కుకునూరుపల్లి, అక్టోబర్ 22,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రిప్పల గణేష్ తండ్రి అకాల మరణంతో కుకునూరుపల్లి మండల బీజేపీ నాయకులు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్ బూత్ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోనాల రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం కృష్ణ, జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ రెడ్డమైన లింగం, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు నాగరాజు, ఉపసర్పంచ్ రిప్పల మహేష్, రెడ్డమైన నాగరాజు, చింతల కర్ణాకర్, బోనగిరి చందు, రాచకొండ సాయికిరణ్, రిప్పల శ్రవణ్, చిన్నరాజీగాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## రాజకీయాలు వేరు.. పరిచయాలు వేరు!

కుకునూరుపల్లి, అక్టోబర్ 22,విజన్ ఆంధ్ర : రాజకీయంగా భిన్నంగా కనిపించే నాయకులు ఇటీవల మండల పరిధిలోని ఒక గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఒకే వేదికపై చిరునవ్వులు చిందిస్తూ, పలకరించుకోవడం ఆసక్తికరంగా మారింది. బయటకు రాజకీయ ప్రత్యర్థులుగా కనిపించినా, సందర్భం వచ్చినప్పుడు ఆత్మీయంగా కలుసుకోవడం రాజకీయాల్లో సహజమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. నాయకుల మధ్య ఉండే రాజకీయ విభేదాలను కార్యకర్తలు, అనుచరులు వ్యక్తగతంగా తీసుకోవాల్సిన అవసరం లేదనే సందేశాన్ని ఆ దృశ్యాలు గుర్తుచేస్తున్నాయి. నాయకులు కలుస్తారు. నవ్వుకుంటారు.. మరి వారి కోసం మన మధ్య దూరా లెందుకు? అన్న ప్రశ్న ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### పిల్లలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ (విజన్ ఆంధ్ర)22 : నెరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరుద్యోగ యువకుల సౌకర్యం కొరకు గ్రంథాలయం మంచి అవకాశం అన్నారు. చెడు వ్యాసనాలపై దృష్టి సారించకుండా ఉద్యోగం, చదువుపై ధ్యాస పెట్టాలన్నారు. ఎస్సి వాడ లో కమ్యూనిటీ భవనం మంజూరు మీ ఎమ్మెల్యే ఎల్లాపుడు తోడుగా ఉంటారు హామీ ఇచ్చారు కార్యక్రమంలో గ్రామా పెద్ద మనుషులు.మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచులు కృష్ణ, ఉప సర్పంచ్ జల్పత్, రవీందర్ రెడ్డి, వెంకట్రాం, శ్రీకాంత్, నవీన్, అమృత్, గంగాధర్, నాయకులు రాథోడ్ సురేందర్, నకులుడు, సుజీల్, పాండు గ్రామా ప్రజలు తదితరులు



# పండుగ సాయన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### - పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం
### - టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్: పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వీరుడు, తెలంగాణ గడ్డపై ప్రజా తిరుగుబాటుకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాం పాలనలో దొరలు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా పండుగ సాయన్న సాగించిన పోరాటం అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచిన ఆయన సాహసం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, పేదలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.



పండుగ సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, పేదల సంక్షేమం కోసం మరింత బలంగా పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి, నిజామాబాద్ మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ చైర్మన్ తాహెర్, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జయంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాళి

నిజామాబాద్.. : పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వీరుడు, తెలంగాణ గడ్డపై ప్రజా తిరుగుబాటుకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

నిజామాబాద్ లో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. నిజాం పాలనలో దొరలు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా సాయన్న సాగించిన పోరాటం అణగారిన వర్గాల్లో ఆత్మ గౌరవాన్ని, ధైర్యాన్ని నింపిందన్నారు.

సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచిన ఆయన సాహసం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, పేదలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



పండుగ సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, పేదల సంక్షేమం కోసం మరింత బలంగా పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# కలెక్టరేట్‌లో పండుగ సాయన్న జయంతి వేడుకలు



మహబూబ్‌నగర : కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

నాటి నిజాం పాలనలో భూస్వాములు, దొరలు, దేశ్‌ముఖ్‌ల అరాచకాలను ఎదిరించి పోరాడిన వీరుడు పండుగ సాయన్న అని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ నిర్మాణానికి ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, సామాజిక స్పృహ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మారణం - రెండు రోజులకు బయట పడ్డ శవం గుర్తింపు



నర్సాపూర్, అక్టోబర్ 22:(విజన్ ఆంధ్ర ప్రతినిధి )చిన్న చింతకుంట గ్రామానికి చెందిన ఎంబారి నరేష్ (21) దసరా పండుగ సందర్భంగా స్నేహితులను కలిసి వస్తానని చెప్పి వెళ్లి రెండు రోజులకు మండలంలోని బ్రహ్మ ణపల్లి గ్రామ సమీపంలో శవమై కనిపించాడు. కారు డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న నరేష్ మంగళవారం సాయంత్రం స్నేహితులను కలిసివాస్తానని వెళ్లిన యువకుడు వెల్దుర్తి ప్రధాన రహదారి పై గల బ్రాహ్మణపల్లి వద్ద రోడ్డుపై గల విద్యుత్ స్తంభానికి బైక్ ఢీ కొట్టి వరి చేనులో పడ్డాట్లు గురువారం గ్రామస్తులు కనుగొన్నారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నాట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 23:హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ జన్మదినం సందర్భంగా దేవరకొండ పట్టణ యువజన నాయకుడు మాతంగి పవన్ గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ చెరువులు, పార్కుల స్థలాల పరిరక్షణకు కృషి చేస్తూ ప్రజల్లో తనదైన ముద్ర వేసుకుంటున్న రంగనాథ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో వృత్తిపరంగా మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

# పండుగ సాయన్న అందరికీస్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, అక్టోబర్ 22:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : అణగారిన, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పండుగ సాయన్న కనబరిచిన ధైర్యసాహసాలు, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

గురువారం మెదక్ కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ లో పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న వీరోచితంగా పోరాడారని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన ఆయన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పండుగ సాయన్న ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ వో రామచంద్ర రాజు, క్యాంప్ ఆఫీస్ కార్యాలయ సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్లో డి ఆర్ వో అంబదాస్ రాజేశ్వర్ రాజేశ్వర్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ముదిరాజ్ సంఘం నాయకులు, యువజన సంఘాలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్నకు ఘనంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ : పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా గురువారం మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీలో గ్రీన్‌బెల్ట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆనాటి నిజాం ప్రభుత్వ హయాంలో భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పండుగ సాయన్న ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి, సామాజిక స్పృహ నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డి.ఆర్.ఓ. ఏ.నిర్మల, బి.సి సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి శోభాయాత్రగా పురవీధుల్లోకి తీసుకువచ్చిన దృశ్యం ఘనంగా భద్రకాళి మాత శోభాయాత్ర



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర ) తొర్రూరు డివిజన్ కేంద్రంలో నర్సంపేటకు వెళ్లే రహదారిలో నెలకొని మాత మందిరం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవములను తొమ్మిది రోజులపాటు ఉదయం సాయంత్రం ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజారి కార్యక్రమాలు వాహన పూజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసేమని అన్నారు గురువారం రాత్రి అమ్మవారి ఉత్సవ మూర్తిని పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రను ఘనంగా నిర్వహించి ఆలయం వద్దకు చేరుకున్నారు ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మంగళ నీరజనాలు, కొబ్బరికాయలు, పూలు పండ్లతో స్వాగతం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లేశం, రుద్రదేవ్ దొడ్డ రఘు ఇమ్మడి రాంబాబు రామకృష్ణ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



## - సర్పంచ్ ముచమర్రి అనురాధ రమేష్

దౌల్తాబాద్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర): మిషన్ అమృత్ సరోవర్‌లో భాగంగా దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం గజ్వేల్ బైపాస్ రోడ్డును సర్పంచ్ స్వయంగా చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్‌రావులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన గుర్రపు మచ్చేందర్ నారాయణఖేడ్ నియోజకవర్గ సమస్యలపై నేతలతో చర్చ



నారాయణఖేడ్ అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర ): టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను హైదరాబాద్‌లో ఎన్నారై జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు, ఇతర అంశాలపై వారితో చర్చించినట్లు గుర్రపు మచ్చేందర్ తెలిపారు. విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ!

- జీడిమెట్ల సర్కిల్-55లో కంటి పరీక్షల శిబిరం
- డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సహకారంతో నిర్వహణ
- 105 మంది పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు
- కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అధికారుల చొరవ




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర): పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్-55లో కంటి పరీక్షల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సుచిత్ర సర్కిల్‌లోని డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సహకారంతో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది. ఇందులో జీడిమెట్ల సర్కిల్‌కు చెందిన 105 మంది పారిశుధ్య కార్మికులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. పారిశుధ్య నిర్వహణలో నిరంతరం విధులు నిర్వర్తించే కార్మికుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడింది. శిబిరం నిర్వహణలో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సహకారం అందించగా, సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎస్‌డబ్ల్యూఎం) శివ ప్రకాష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సాయి నికితా సేన్, ఇన్‌చార్జి శానిటరీ సూపర్‌వైజర్ జిలానీ పాషా, సంబంధిత అధికారులు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. కార్మికులకు అవసరమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ కార్యక్రమం దోహదపడింది.

# కొండాపూర్‌లో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

బెల్లంపల్లి అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర ): కాసిపేట మండలం కొండాపూర్ గ్రామంలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద కొమురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం యావత్ ఆదివాసీ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జాతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజ సర్వతోముఖాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.

కార్యక్రమంలో గ్రామ పటేల్ మడావి గంగారం, ఆదివాసీ సేన



ప్రధాన కార్యదర్శి పెంద్రం శంకర్, ఉపాధ్యక్షుడు కొడప అనంతరావు, రాయి+ ఉపాధ్యక్షుడు వల్క చిలుకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైదం రమేష్‌తో పాటు ఆదివాసీ నాయకులు మడావి పార్వతీరావు, కుద్మెత వసంతరావు, సిడం సోము, తోడసం లక్ష్మణ్, కుర్సెంగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరి వేసుకొని యువకుడు మృతి

నర్సాపూర్, అక్టోబర్ 22:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : నర్సాపూర్ మండలం, చిన్నచింతకుంట గ్రామానికి చెందిన కంచం బిక్షపతి( 32) ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఉరివేసుకున్న ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు సుమారు ఐదు సంవత్సరాల క్రితం కంచం శేకమ్మను వివాహం చేసుకోగా, వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత వారం రోజులుగా కుటుంబ ఆర్థిక సమస్యలు, అప్పుల చెల్లింపుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మృతుడి భార్య తన ఫిర్యాదులో పేర్కొంది. అప్పులను క్రమంగా తీర్చుకోవచ్చని కుటుంబ సభ్యులు అతనికి ధైర్యం చెప్పినప్పటికీ, అతను ఆర్థిక సమస్యల కారణంగా తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిపింది. ఈ నెల 20న సాయంత్రం సుమారు 6:00 గంటలకు, దసరా పండుగ సందర్భంగా మృతుడి భార్య కంచం శేకమ్మ తన బంధువులను కలవడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చినప్పుడు తలుపులు తెరుచుకోకపోవడంతో, పక్కింటివారైన అంబరి నవీన్, తండ్రి వెంకటయ్య, మరియు అంబరి గణేష్, తండ్రి యాదయ్య సహాయంతో తలుపులు తెరిచి చూడగా, బిక్షపతి ఇంట్లోని దూలానికి తాడుతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే అతనిని కిందకు దించి, అయినగారి మహేష్, తండ్రి సాయిలు సహాయంతో కారులో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో అతనిని అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ 22న తెల్లవారుజామున 2:30 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య కంచం శేకమ్మ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన భర్త మరణంపై ఎవరి మీదా ఎలాంటి అనుమానం లేదని తెలిపింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ, అవసరమైన విచారణ చేపట్టారు. మృతుడి మరణానికి సంబంధించిన పరిస్థితులు, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు తదితర వివరాలను పరిశీలిస్తూ, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



# ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన మాజీ ఉద్యాన శాఖ కమిషనర్ ఎల్.వెంకట్రామ్ రెడ్డి

## రైతులకు ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన



భైంసా :అక్టోబర్ 22: (విజన్ ఆంధ్ర ) మండలంలోని సిరాల గ్రామానికి చెందిన రైతులు పి. శ్రీనివాస్, మధరావు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను ఉద్యాన శాఖ మాజీ కమిషనర్ ఎల్. వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులందరూ మొక్కలకు సమృద్ధిగా నీటిని అందించాలని, డబుల్ లాటరల్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవడంతో పాటు, పంటలో మంచి దిగుబడులు సాధించే దిశగా రైతులు కృషి చేయాలని తెలిపారు.
అనంతరం ఆయిల్ పామ్ సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్న రైతులను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ప్రీ యూనిక్ భైంసా ఏరియా మేనేజర్ ఆకాష్, క్లస్టర్ ఆఫీసర్ శివాజీ, గ్రామ సర్పంచ్ మోహన్ పటేల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా దుర్గామాత నిమజ్జనోత్సవాలు

**- భైంసా, ముధోల్‌లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,**

ముధోల్, అక్టోబర్ 22: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లాలోని భైంసా, ముధోల్ పట్టణాల్లో దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. భైంసా పట్టణంలో 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.
జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా, ముధోల్ పట్టణాల్లో స్వయంగా పర్యటించి నిమజ్జన ఏర్పాట్లు, శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లలో భద్రతా చర్యలను పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో విధులు సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. నిమజ్జనోత్సవాలు సజావుగా జరిగేందుకు సహకరించిన భక్తులు, మండపాల నిర్వాహకులు, ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్మూర్ లో దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తు

## - ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 22 ( విజన్ ఆంధ్ర)
ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని గుండ్ల చెరువు వద్ద గురువారం తెల్లవారుజామున ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల చెరువు వద్ద జరుగుతున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బందో బస్తు విధుల్లో ఉన్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా మరియు నిబద్ధతతో వ్యవహరించాలని ఆదేశించారు.
క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తిన లేదా ముందస్తు సమాచారం అందిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని. ఆయన సూచించారు. నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు. తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పోలీస్



ట్రాఫిక్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ పర్యవేక్షణలో ఆర్మూర్ ఎసిపి శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ హెచ్ ఓ కే చంద్రశేఖర్ రెడ్డి ఎస్ ఐ లు మరియు స్పెషల్ పార్టీ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరణారెడ్డి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, తమ పరిధిలోని ప్రతి గ్రాడ్యుయేట్‌ను వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకునేలా కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. ఈ ప్రక్రియను బాధ్యతగా నిర్వహిస్తూ,ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు.



# ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

## - చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు

చిలిపిచేడ్ అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర: తెలంగాణ రాష్ట్ర తొలి తరం ఉద్యమంలో పేదల పక్షాన నిలబడి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న చేసిన సేవలు చిరస్మరణీయమని మండల ముదిరాజ్ సంఘం నాయకులు కొనియాడారు. గురువారం నాడు చిలిపిచేడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో పండుగసాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఆనాడు దొరల, భూస్వాముల అరాచకాలను ఎదిరించి, పేదల ఆకలి తీర్చడానికి సాయన్న చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. శతాబ్దాలు గడిచిన తెలంగాణ ప్రజల గుండెల్లో సాయన్న చేసిన పోరాటం తో చిరస్థాయిగా నిలిచిపోతాడని కొనియాడారు. సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు కర్రోళ్ల హనుమంతు, నాయకులు ఎం.సి.విటల్ మాజీ సర్పంచులు బెస్ట్ లక్ష్మణ్, అంకం యాదగిరి, విట్టల్, సర్పంచులు జూల అనిల్, బుర్రేష్, జనార్ధన్, ప్రసాద్, కృష్ణ, పాపయ్యు, ఉప సర్పంచ్ శ్రీరాములు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ భీమయ్యు శ్యామ్ నర్సింలు నరహరి తదితర మండల ముదిరాజ్ సంఘం నాయకుడు పాల్గొన్నారు.

## బాలానగర్ ఘనంగా పండుగ సాయన్న జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 23:బాలానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జన్మదిన వేడుకలను బాలానగర్ బస్టాప్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మార్గ దర్శకులు బాలింగ్ రాము ముదిరాజ్ , సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,మహిళ అధ్యక్షురాలు కాలకుంట్ల స్వాతి ముదిరాజ్, సభ్యులు రవిముదిరాజ్,ప్రవీణ్ పద్మారావు ముదిరాజ్, రమ ముదిరాజ్ ,శ్రీలతముదిరాజ్,శివలీల ముదిరాజ్లి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పండుగ సాయన్న సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్

బోడుప్పల్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకుడు భూపాతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన



విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, ఆనందాన్ని నింపాలని కోరుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న174జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలంగాణ పోరాట యోధుడు పండుగ సాయన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పండుగ సాయన్న బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ముదిరాజ్ బిడ్డగా పుట్టి సామాజిక న్యాయం కోసం పోరాడిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి కార్యక్రమం రూపొందించుకున్నదన్నారు. ముదిరాజులకు, బడుగు బలహీన వర్గాలకు, మత్స్యకార సోదరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, జిల్లా గ్రంథాలయ మాజీ



చైర్మన్ కేడం లింగమూర్తి,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ,వెన్నరాజు కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండలంలోని ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 22 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని ప్రతి గ్రామానికి ఒక్క వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి దళారుల నుండి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని బిఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం ఉన్న పరిస్థితిలో రైతులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన ఉన్న కరెంటును కూడా సరిగా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవడం వలన మండల రైతులు నిండా మునిగిపోయారని ఆరోపించారు. ప్రభుత్వం విఫలమై రైతులను పట్టించుకోకున్న, అష్టకష్టాలు పడి ఎండిన వరిని వొదిలిపెట్టి ఉన్న వరిని కోసుకుంటూన్నారని కానీ సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వలన గతంలో దళారులకు పంటను అమ్ముకొని నిండా మునిగారన్నారు. వరికోతలు మొదలయినా కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సోచనీయం, మండలంలో ముందస్తు చర్యలో భాగంగా ఇప్పటికిప్పుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తే మండల బిఆర్ఎస్ పార్టీతరుపున మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద



ఎత్తున ధర్నాలు రాస్తారోకులను నిర్వహించి ప్రభుత్వాన్ని స్థంబింప చేస్తామని హెచ్చరించారు.

# NHM ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు: రవి పటేల్.

చీఎవీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు: రవి పటేల్.

భూపాలపల్లి అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర )జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (ౡౚ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న చీఎవీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో చీఎవీ ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు.

చీఎవీ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లైన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ జీతాలు చెల్లించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్‌తో పాటు 8 శాతం హెల్త్ బోనస్ ఇవ్వడం, ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగా 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించడం, జునూ/జూ× వైద్య సదుపాయాలు




అందించడం వంటి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

అలాగే ఉద్యోగుల పెండింగ్ వేతనాలు, పీఆర్సీ, ఇతర ఆర్థిక ప్రయోజనాలను వెంటనే పరిష్కరించాలని, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న చీఎవీ ఉద్యోగులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను ముగించేలా ప్రభుత్వం వెంటనే చీఎవీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరపాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా అందాలంటే ముందుగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. చీఎవీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని రవి పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబాల నరసయ్య గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ముల్కనూర్ సర్పంచ్



భీమదేవరపల్లి: వంగర ఎస్ఐ ఎం. రాజును ఈరోజు ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, మండల వైస్ ప్రెసిడెంట్ గుడిగందుల రాజు, ముల్కనూర్ ఎనిమిదో వార్డు సభ్యుడు, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు చిటుకూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పోరేటర్ హరిశంకర్‌రెడ్డి

బోడుప్పల్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిని మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ మహేష్,నాయకులు రఘుపతిరెడ్డి,శశిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని,ఈ పర్వదినం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపుతుందని వారు పేర్కొన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర : భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన, సర్వే ప్రక్రియ అమలు, సర్వే పనులలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాండూర్ మండల పరిధిలో చేపట్టిన భూ రీ-సర్వే పనుల పురోగతి, భూభారతి పథకం క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు, ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పట్టణంలోని శ్రీ దుర్గా దేవి శోభాయాత్రలో పాల్గొన్న ఇఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ పట్టణంలోని శ్రీ దుర్గా దేవి అమ్మవారి శోభాయాత్ర సందర్భంగా కొబ్బరికాయ కొట్టి దుర్గామాత శోభాయాత్రను ప్రారంభించిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ ఈరవత్రి రాజశేఖర్ గారు.

మాట్లాడుతూ నవరాత్రులు చక్కగా భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకొని పూజలు నిర్వహించి ఎంతో నిష్టతో శ్రమతో భక్తితో అమ్మవారి వద్ద ఉన్నటువంటి లడ్డు మరియు చీర వేలంలో పాల్గొన్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుత దుర్గాదేవి అమ్మవారి కృప కటాక్షం అందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుతున్నాను ఇంత చక్కటి కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇందు యూత్ అధ్యక్షులు. అరుణ్ దీప్



విక్కీ మరియు అర్గుల్ సురేష్ దుర్గా దేవి భక్తులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముల్కనూరులో ఘనంగా పండుగ సాయన్న, కొమురం భీమ్ జయంతి వేడుకలు

పేదల పక్షాన నిలిచిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయం

భీమదేవరపల్లి: ముల్కనూరులో పండుగ సాయన్న, కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి పోరాటాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు.

నిజాం పాలనాకాలంలో పేద ప్రజలను దోచుకుంటున్న భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, అధికారుల దోపిడీని ఎదిరించి పేదలకు అండగా నిలిచిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. సంపన్నుల నుంచి సంపదను తీసుకుని పేదలకు పంచిన ప్రజానాయకుడిగా ఆయన తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. పేదల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయనను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని గుర్తుచేశారు. అదేవిధంగా ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం జల్--జంగల్--జమీన్ నినాదంతో పోరాడిన కొమురం భీమ్ త్యాగాలను కొనియాడారు. ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొనాలంటే మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా యువత వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా నాయకులు,



సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కష్టంలో తోడుగా ఎస్ఎస్సి 1990-91 బ్యాచ్, మిత్ర బృందం

## - తేజస్విని చికిత్సకు పదో తరగతి మిత్రుల రూ.80 వేల సాయం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 22 :ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1990--91 పదో తరగతి బ్యాచ్ మిత్రులు. తమ తోటి మిత్రుడు ఈగ శ్రీనివాస్ కుమార్తె తేజస్విని వైద్య చికిత్స నిమిత్తం రూ. 80 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్యాసింజర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన కుమార్తె తేజస్వినికి కంటి చూపునకు సంబంధించిన సమస్యతో శస్త్రచికిత్స అవసరమైంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ఇప్పటికే సుమారు 5లక్షల రూపాయల వరకు ఖర్చు కాగా,మరో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో స్పందించిన పదో తరగతి మిత్రులు తమ వంతు సహాయంగా 80 వేల రూపాయలు అందించారు. తేజస్విని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తదుపరి శస్త్రచికిత్స కోసం మానవత్వం కలిగిన దాతలు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని మిత్రబృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఈగ శ్రీనివాస్ తనకు అండగా నిలిచిన మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వెూర రవీందర్, ఎండి. నయీమ్,పోగుల రమేష్,ఎం. మచ్చగిరి, సత్యానంద చారి, పెద్ది రవీందర్, వేణు, నూక సంపత్ కుమార్, ఏబీసీ స్వరూప, అయిలేని తిరుమల తదితరులు శ్రీనివాస్ కుటుంబాన్ని కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

# వెబ్సైట్ తో మున్నూరు కాపులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు కొండ దేవన్న




నిజామాబాద్ అక్టోబర్ 22:(విజన్ ఆంధ్ర) : మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకొని ఓటర్ ఐడి కార్డు పొందాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు కొండ దేవన్న వెల్లడించారు. మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు వెబ్సైట్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు సుమారు 50 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రస్తుతం కేవలం 13 లక్షల వరకే ఉన్నట్లు తెలిపారు. సంఖ్య తగ్గిపోవడంతో మున్నూరు కాపుల సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేకంగా ఆన్లైన్లో ఒక వెబ్సైట్ ని రూపొందించమని ఆ వెబ్సైటు ప్రతి జిల్లాలో నియోజకవర్గంలో ఇప్పటికే వెబ్సైట్ పోస్టర్ను ఆవిష్కరించామని ఆ వెబ్సైట్ ద్వారా దేశంలో రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపులు ప్రతి ఒక్కరు తమ సభ్యత్వము నమోదు చేసుకొని ఓటర్ ఐడి కార్డ్ ని పొందాలని తెలిపారు. ఈ విధంగా మున్నూరు కాపుల సభ్యత్వంతో ప్రతి జిల్లాలో మండలాలలో నియోజకవర్గాలలో ఎంత జనాభా ఉంది అనేది తెలుస్తుందని సూచించారు. ఉత్తర తెలంగాణలో మున్నూరు కాపుల ప్రాబల్యం ఎక్కువగా ఉందని, తాను రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపుల ఐక్యత కోసం తమ కులం కోసం అంకితభావం తో పనిచేస్తున్నని అన్నారు. ప్రతి ఒక్క మున్నూరు కాపు ముద్దుబిడ్డలు ఈ వెబ్సైట్ లింక్ ని డౌన్లోడ్ చేసుకుని వన్ మంత్ బేబీ నుండి 100 సంవత్సరాలు వృద్ధుల వరకు ఈ కార్యక్రమంలో భాగస్వాములై సభ్యత్వం నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆకుల శ్రీశైలం, గాండ్ల లింగం, రంగు సీతారాం, వకీల్ ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చెరువు యందు ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కొత్తచెరువు యందు ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను వెంటనే రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కూల్చివేయాలని,పట్టణ  నాయకులు డిమాండ్ చేశారు. గతంలో అక్రమ కట్టడం మరియు మట్టి ఎఫ్ టిఎల్ పరిధిలో పోసినప్పుడు ఫిర్యాదు చేస్తే వెంటనే ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకొని అక్రమట్టిని తీసివేసి జెసిపితో తీసివేయుంచారు. ఇప్పుడు కొత్తచెరువులో ఎఫ్టిఐ పరిధిలో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను రెవెన్యూ మరియు ఇరిగేషన్ మరియు మున్సిపల్ శాఖ మూడు శాఖలు సమన్వయంతో అక్రమ కట్టడాలను తొలగించాలని భారతీయ కిసాన్ సంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేసారు. హుస్నాబాద్ మున్సిపల్ ఏరియాలో ఉన్నటువంటి కొత్తచెరువు యందు ఎఫ్ టిఐ పరిధిలో గతంలో గ్రామపంచాయతీ అక్రమ కట్టడాలు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో కూడా ఇరిగేషన్ మరియు అప్పటి గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోపోకపోవడంతో ఎపిఎల్ పరిధిలో అక్రమ కట్టడాలు వచ్చాయన్నారు.

కొత్తచెరువు అభివృద్ధి గురించి ప్రస్తుత శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కోట్ల రూపాయలతో అభివృద్ధితోపాటు హుస్నాబాద్ కు బైపాస్ రోడ్డును చేయడం జరుగుతుంది కానీ కొత్త చెరువులో ఉన్నటువంటి అక్రమ కట్టడాలపై గత సంవత్సరంలోనే జిల్లా కలెక్టర్ కి ప్రజావాణియందు వివిధ పార్టీల నాయకులను ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కానీ అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఈ మూడు శాఖల సమావేశంతో అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేసి చెరువు అభివృద్ధి చేయాలన్నారు. ఈ మూడు శాఖల అధికారులు స్పందించకుంటే ప్రజావాణి ముందు నిరసన కార్యక్రమం తో పాటు కొత్తచెరువు కట్టపై రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సాగు భూముల సంరక్షణపై రైతులకు అవగాహన

బెల్లంపల్లి అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర : సాగు భూముల సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికల్లో గురువారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించిన "ఖేత్ బచావో అభియాన్ -- సాగు భూముల సంరక్షణ" కార్యక్రమాన్ని రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.

ఈ సందర్భంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు.

అనంతరం రైతులకు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ వ్యవసాయం, సమగ్ర పోషక యాజమాన్యం, సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంట అవశేషాల నిర్వహణ, పంటల



వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు.

రసాయన ఎరువులను అవసరానికి మించి వినియోగించకుండా భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని సూచించారు. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులను తగ్గించడంతో పాటు పంటల ఉత్పాదకత పెంచేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని తెలిపారు.

రాబోయే యాసంగి సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బోర్లు, బావులు, చెరువుల కింద అధిక నీటి అవసరమయ్యే వరికి బదులుగా మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని, పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని వివరించారు.

కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ముత్యంపల్లి సర్పంచ్ చాహకటి సుగుణ, సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రాజ నరేందర్, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు సాగర్, నాగదీప్తి, రైతులు పాల్గొన్నారు.



## మహాసభలను విజయవంతం చేయాలి

### - హమాలీ కార్మికులకు గెల్లి రాజలింగు పిలుపు

బెల్లంపల్లి అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర : తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర దశాబ్ది మహాసభలను విజయవంతం చేయాలని హమాలీ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని హమాలీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని సూచించారు.

ఈ నెల 25న పెద్దపల్లిలోని శ్వేతనగర్ మార్కెట్ యార్డులో ఉదయం 10 గంటలకు రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సమ్మయ్య, నాగరాజు, శంకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు

విజన్ ఆంధ్ర హత్నూర :పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ కన్సల్టెంట్ ఎంపీ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం సమావేశంలో రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న జీవితం ధైర్యం సాహసాలకు సామాజిక చైతన్యానికి ప్రతీక అని ఆయన అన్నారు మహనీయులు జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వారి ఆశయాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత ముదిరాజ్ సోదరులపై ఉందని ఆయన గుర్తు చేశారు యువత ధైర్యం ఆత్మవిశ్వాసం సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు వెనుకబడిన వర్గాల భావి తరాలకు విద్య ఎంతో కీలకమని ప్రతి కుటుంబం పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు విద్యతోనే సామాజిక ఆర్థిక అభివృద్ధి సమాజంలో ఐక్యత పరస్పర గౌరవం పెంపొందించాలని పిలుపునిచ్చారు మహనీయులు పండుగ సాయన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు



ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటుచేసిన హత్నూర మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి రాజేందర్ ముదిరాజ్ గారికి మండల ముదిరాజ్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హత్నూర మండల్ ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు

# ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

దౌల్తాబాద్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర): ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, శాస్త్రవేత్తల సూచనల మేరకే ఎరువులు వినియోగించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి మాట్లాడారు. పప్పుధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని, రైతులంతా తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించే ఇజ్రాయెల్ తరహా సాగు విధానాలను అనుసరించాలని కోరారు. పంట వ్యర్థాలను తగులబెట్టవద్దని, పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పత్తికి క్వింటాకు రూ.8,667 మద్దతు ధర ఉందని, రైతులు దళారుల పట్ల అప్రమత్తంగా ఉండి పంటను విక్రయించుకోవాలని పేర్కొన్నారు.



రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ ప్రారంభం

దౌల్తాబాద్ రైతు వేదికలో ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య యాదవ్, సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ ప్రొద్దుతిరుగుడు విత్తనాలను 100 శాతం సబ్సిడీ పై మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో సంబంధిత ఏఈవోలను సంప్రదించి విత్తనాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సాయికిరణ్, ఏఎంసీ కార్యదర్శి సుగ్రీవ్, ఉపసర్పంచ్ బాలకృష్ణ,ఏఈవోలు గౌతమి, అభిలాష్,భార్గవి వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# కారు వేగంపై ప్రశ్నిస్తే కత్తితో దాడి!

కుకునూరుపల్లి, అక్టోబర్ 22, విజన్ ఆంధ్ర: సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కారు వేగంగా నడపడంపై ప్రశ్నించిన యువకులపై కత్తితో దాడి జరిగినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. కుకునూరుపల్లి పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 20న రాత్రి డెక్కన్ చాయ్ హోటల్ వద్ద టీ తాగి వెళ్తున్న మెరుగు ప్రభాస్, అతని స్నేహితులు కారు వేగంపై ప్రశ్నించడంతో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో రాజస్థాన్‌కు చెందిన రమేష్, రాకేష్, ధర్మపాల్ దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. కత్తి దాడిలో పలువురికి గాయాలయ్యాయని బాధితుడు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులు రమేష్, రాకేష్, ధర్మపాల్‌పై బిఎన్ఎస్ 109, 351(2), 352, 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కుకునూరుపల్లి ఎస్సై జి. బాలకృష్ణ పేర్కొన్నారు.

# ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర) మహబూబాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నాయని, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన కీర్తిశేషులు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముదిరాజుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ ఫలాలు అందించి, అభివృద్ధిలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజులను చైతన్యపరిచేందుకు సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు




గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్ తొలిపలుకుల్లో పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను వివరించారు.

మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సాయి శ్రీజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్,జిల్లా మత్స్య శాఖ చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, కొండ్ర ఎల్లయ్య, డాక్టర్ పరికిపండ్ల అశోక్, సూరబోయిన రవి ముదిరాజ్, అలువాల సోమయ్య ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీరుటి లక్ష్మీనారాయణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు పండుగ సాయన్న జీవితంపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు.



## కొమురం భీమ్, పండుగ సాయన్న జయంతి వేడుకల్లో దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదివాసీ పోరాటయోధుడు కొమురం భీమ్, వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్, పండుగ సాయన్న చేసిన పోరాటాలు, సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అలాగే పండుగ సాయన్న ధైర్యసాహసాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని, వారి జీవితాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహనీయులకు నివాళులర్పించారు.

## చర్మంపై మచ్చల గుర్తింపు కోసం ఇంటింటా సర్వే

**- నవంబర్ 4వ తేదీ వరకు సర్వే నిర్వహణ**

**- , డాక్టర్, యేమిమా**



భిక్కనూర్ అక్టోబర్ 22 ( విజన్ ఆంధ్ర ): శరీరంపై మచ్చలు ఉన్నవారిని గుర్తించేందుకు భిక్నూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగనుంది. ఈ సందర్భంగా భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్, యేమిమా, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలలోపు సర్వే నిర్వహించి శరీరంపై అనుమానాస్పద మచ్చలు ఉన్నవారిని గుర్తించి తదుపరి వైద్య పరీక్షల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని ఆదేశించారు.
సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. డాక్టర్, యేమిమా ఆదేశాల మేరకు భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ సర్వేను సిబ్బంది ప్రారంభించారు

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు**

రాయపర్తి,అక్టోబర్ 22 :(విజన్ ఆంధ్ర ) : పేదల పక్షాన నిలబడి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడు,పండుగ సాయన్న చేసిన సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ సంఘం నాయకులు కొనియాడారు.గురువారం మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ఆవరణంలో సాయన్న జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఆనాడు దొరల,భూస్వాముల అరాచకాలను ఎదిరించి,పేదల ఆకలి తీర్చడానికి సాయన్న చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.శతాబ్దాలు గడిచిన తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతాడని కొనియాడారు.సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు రుద్రవీణ సుధాకర్,మత్స్య పారిశ్రామిక కర సంఘం డైరెక్టర్ చెవ్వు కాశీనాథం,మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకన్న,ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మీనారాయణ, సుధాకర్,శ్రీను,రామ్మూర్తి, యాక న్న అశోక్,నరేష్, లక్ష్మీనారాయణ,సాయిలు,రమేశ్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ విగ్రహాల వద్ద తాగుబోతుల అల్లరి..

## -ఆదివాసీ నాయకుల ఆవేదన!

నిర్మల్ :అక్టోబర్ 22: (విజన్ ఆంధ్ర ): జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద, ఫారెస్ట్ కార్యాలయం ఎదురుగా ఉన్న కొమురం భీమ్ విగ్రహాల వద్ద తాగుబోతుల ఆగడాలు పెరుగుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కొమురం భీమ్ 125వ జయంతిని పురస్కరించుకుని ఆదివాసీ నాయక పోడు సేవా సంఘం, తుడుం దెబ్బ ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య, జిల్లా అధ్యక్షుడు సాకి లక్ష్మణ్ మాట్లాడుతూ.. విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగుబోతుల ఆగడాలను అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొమురం భీమ్ జయంతి, వర్ధంతి రోజుల్లో అధికారిక సెలవులు ప్రకటించాలని కోరారు. ఆదివాసుల ఐదో షెడ్యూల్ హక్కులను అమలు చేయాలని, పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలని, ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో శివశంకర్, సవీన్, రమేష్, గోవర్ధన్, సర్సారెడ్డి, నైతం భీమ్ రావు, సూర్య భాను, ఉయిక భీమ్రావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై ఆరా..

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచనలు..

**- ఆరోగ్య కేంద్రాన్ని ఎన్ ఎ సి ఓ ప్రతినిధి రాజీవ్ రశీజన్ తివారి, టీజీ,స్ ఏ సీ, ఏపీ డీ, డాక్టర్, రాజేశం బృందం**

భిక్కనూర్ అక్టోబర్ 22 ( విజన్ ఆంధ్ర ): భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమాచార విభాగం సంప్రదింపుల నిపుణుడు రాజీవ్ రంజన్ తివారి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహాయ ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్,రాజేశం ఆధ్వర్యంలోని బృందం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారనే అంశాన్ని బృందం పరిశీలించింది. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఎలాంటి చికిత్స అందిస్తున్నారు అవసరమైన సందర్భాల్లో సంబంధిత చికిత్సా కేంద్రాలకు ఏ విధంగా పంపిస్తున్నారు అనే వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందించడం, అవసరమైన వైద్య సేవల కోసం సంబంధిత కేంద్రాలకు పంపించడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసింది.
గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు సకాలంలో నిర్వహించి, వ్యాధులు



ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని బృందం సూచించింది.
ఈ కార్యక్రమంలో భిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్, యే మిమా,వనశ్రీ, ఇతర వైద్య సిబ్బంది, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు, టీజీ, ఎస్ ఎ సి ఎస్, జిల్లా మరియుమండలప్రతినిధులు పాల్గొన్నారు



# యువకులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర ): కష్టపడే యువకులను బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ అండగా ఉంటుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మనూరు మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు పెద్దొడ్డి ప్రవీణ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారికి భరోసా కల్పించడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో యువకులకు అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి, ఎన్నికల వరకు మాత్రమే ఉపయోగించుకుని ఆ తర్వాత పట్టించుకోవడం లేదని విమర్శించారు. అయితే, బీఆర్ఎస్ పార్టీలో యువతను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే యువకులకు గుర్తింపు, అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మైత్రి శ్రీను, సుభాష్, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నాతరి స్వామి

బెల్లంపల్లి అక్టోబర్ 22 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని బుడిదగడ్డ బస్తీ, 22వ వార్డుకు చెందిన మత్తమరి చంద్రశేఖర్, ప్రముఖ హోటల్ వ్యాపారవేత్త ఉమా భవన్ హోటల్ నిర్వాహకుడు అరిగిల్ల దుర్గయ్య దశదిన కర్మ కార్యక్రమాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి పాల్గొని చిత్రపటాలకు పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుర్గయ్య మృతి హోటల్ వ్యాపార రంగానికి తీరని లోటని పేర్కొంటూ, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, మంతెన మల్లేష్, మల్లారపు చిన్న రాజం, బర్రె మధునయ్య, బండి లక్ష్మణ్, సుంకరి దత్తుమూర్తి, హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట్ల రాజలింగు, ఎంఆర్‌పీఎస్ నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# రిటైర్డ్ ఎంపిడిఓ అయిత కౌలాసం గొప్ప మానవతా వాది

**- కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 22 : నేటి సమాజంలో ఎలాంటి అరమరికలు లేకుండా అంకిత భావంతో ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి విధులు నిర్వహించి చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓగా పని చేసి మండల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న అయిత కౌలాసం ఇటీవల గుండెపోటు మరణించిన విషయం తెలిసి సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌలసం ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తు కళారంగంలో సామాజిక అసమానతలను ఏదురిస్తు పౌరాణిక,జానపద సాంఘిక నాటకాలు వేస్తు అనేక పాత్రలలో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో రంగస్థల నటులుగా నిలిచారని చాడ వెంకటరెడ్డి ఆనాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం కౌలసం సతీమణి స్వరాజ్యలక్ష్మి కుమార్తె,కుమారులను కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కౌలాసం ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన



నాటి నుండి ఉద్యోగ విరమణ చేసేవరకు నిబద్ధత అంకిత భావంతో ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ,రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని అశోక్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ నాయకులు ఎనగందుల లక్ష్మి నారాయణ,అయిలేని మల్లారెడ్డి,బండి రవిందర్ తోపాటు అయిత కౌలసం కుటుంబ సభ్యులు కిషోర్ కుమార్,మాధవి,వెంకట రమణ,పద్మ,కూతురుఅల్లుడు సిద్ది సునీత,రవీందర్, మనుమలు, మనుమరాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీంకు కంది శ్రీనివాస రెడ్డి నివాళ్ళు



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర)జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమురం భీం అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కొమురంభీం జయంతిని పురస్కరించుకొని కొమురంభీం చౌక్ లో గల విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసారని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా ఆదివాసీలు విద్యా , రాజకీయం సహా అన్నిరంగాలలో రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదవాసీల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగినేని శాంతన్ రావు,కొండ గంగాధర్ , దర్శనాల అశోక్, విఠల్ రెడ్డి , తమ్మల చందు, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మహమూద్ క్యాతం శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై బీజేపీ ప్రత్యేక ఫోకస్

ఈ పర్యటన ద్వారా వరంగల్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నట్లు సంకేతాలు వెళ్లనున్నాయి. అయితే పర్యటన తేదీ, కార్యక్రమాలపై అధికారిక షెడ్యూల్‌ను నిర్ధారించుకోవాల్సి ఉంది.

**హైదరాబాద్‌లో బీజేపీ ముఖ్య నేతల కీలక సమావేశం:**

హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అధ్యక్షతన ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నట్లు కథనం తెలిపింది.

పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లోకి వెళ్లే అంశాలపై నేతలు విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని బీజేపీ నాయకత్వం భావిస్తున్నట్లు కథనం ద్వారా తెలుస్తోంది.

**నవంబర్ 1న బీజేపీ భారీ నిరసన ర్యాలీ -- కాంగ్రెస్‌పై ఉక్కుపాదం:**

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 1న హైదరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించినట్లు కథనంలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, పార్టీ శ్రేణులను సమీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉండనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నుంచి వేలాది మంది కార్యకర్తలను సమీకరించేందుకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**రఘునందన్‌రావు సంచలన విమర్శలు:**

సమావేశం సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు తెలంగాణలో ప్రజాస్వామ్య పరిస్థితులు, ప్రతిపక్ష నేతలపై చర్యలు, ఓటర్ల జాబితా అంశాలను ప్రస్తావించినట్లు కథనం పేర్కొంది.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసినట్లు తెలిపింది. బీజేపీ నేతలు నిరసనలు చేపట్టినప్పుడు అరెస్టులు చేస్తున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు చేసినట్లు కథనంలో పేర్కొన్నారు.

అలాగే కొండారెడ్డిపల్లి ఓటర్ల జాబితా అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే జనాభా నిష్పత్తికి అనుగుణంగా 56 శాతం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కథనం తెలిపింది. ఇవి సంబంధిత నేతలు చేసినట్లు కథనంలో పేర్కొన్న రాజకీయ ఆరోపణలు, డిమాండ్లు మాత్రమే.

తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి -- రాజకీయ సమీకరణలు మారుతాయా: పార్టీ ముఖ్య నేతల సమావేశం, రాబోయే నిరసన కార్యక్రమాలు, కేంద్ర నాయకుల పర్యటనలపై చర్చతో తెలంగాణలో బీజేపీ తన రాజకీయ కార్యాచరణను వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. నవంబర్‌లో షా పర్యటన, డిసెంబర్‌లో మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ ప్రచారం ఊపందుకుంటుంది. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

గమనిక: ప్రధాని మోదీ, అమిత్ షా పర్యటనల తేదీలు, అధికారిక కార్యక్రమాలు ఖరారైనట్లు నిర్ధారించే ప్రకటన అందుబాటులో లేదు. ప్రచురణకు ముందు పార్టీ అధికారిక ప్రకటనతో వివరాలను ధృవీకరించండి.

## నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం మేజర్ గ్రామపంచాయతీ బతుకమ్మ మహోత్సవం

- పూల పండుగ బతుకమ్మ
- తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం
- 15వ వార్డ్ మెంబర్ దేవల గణేష్



మోర్తాడ్ అక్టోబర్ 22 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సా హాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలం గాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి

ప్రకృతిని పూజించే అపురూప సంప్రదాయం

తీరొక్క పూలతో బతుకమ్మల అందమైన పేర్పు, జానపద గీతాలు, ఆటపాటలతో మహిళల సందడి, తరతరాలకు తెలంగాణ సంస్కృతిని అందించే వేడుక చెబుతోంది. పల్లె నుంచి పట్టణం వరకు ఎక్కడ చూసినా రంగురంగుల పూలతో పే ర్చిన బతుకమ్మలు, వాటి చుట్టూ వలయం గా చేరిన మహిళలు, లయబద్ధంగా విని పించే జానపద గీతాలు పండుగ వాతావర ణాన్ని నింపుతాయి. ఆశ్వయుజ మాసం లో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బ తుకమ్మ వేడుకలు మహిళల భక్తిశ్రద్ధలకు, సామూహిక ఐక్యతకు, ప్రకృతిపై వారికు న్న ప్రేమకు నిదర్శనంగా నిలుస్తాయి. మొ దటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రా రంభమయ్యే ఈ వేడుకలు చివరి రోజు స ద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ప్రతి రో జుకు ప్రత్యేకమైన ఆచారాలు, పూజా విధా నాలు, నైవేద్యాలు ఉంటాయి. పూలతో పే ర్చే బతుకమ్మల్లో కేవలం అందం మాత్రమే కాకుండా ప్రకృతి ప్రసాదించిన సంపదపై కృతజ్ఞత, కుటుంబాల సంక్షేమం పట్ల ఆ కాంక్ష, మహిళల మధ్య అనుబంధం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవల పూజ జిన్నా రాజశ్రీ దేవల లత ఈర్గాల లక్ష్మి పద్మ జిన్న గంగనర్సు సురేఖ సుస్మిత సుజాత సుప్రజ ప్రిన్సి సైని సంజన శ్రీ నిత్య శ్రీవిద్య సంస్కృతి ఇషిక శ్రీ చైత్ర ఇషిక తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది

- పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ అక్టోబర్ 22:(విజన్ ఆంధ్ర) : పోలీస్ అమరవీరుల కుటుంబాలకు యావత్ పోలీస్ శాఖ అండగా ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు.

ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకోన్నారు. ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి సహాయ సహకారం కావాల్సిన, ఎలాంటి ఇబ్బందులు ఉన్నను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఎలాంటి సమస్యలు ఉన్నను నా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ సి.పి ప్రకాష్ , , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శ్రీధర్ రెడ్డి , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రపాటి శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 63పై కమిషనర్ ప్రత్యేక దృష్టి

- డంపింగ్ యార్డు భూములపై కోర్టు కేసుల సమీక్ష..
- రూ.96 కోట్ల ఎస్ఎన్డీపీ పనులకు కొత్త ప్రతిపాదనలు
- పెండింగ్ వివాదాల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



మేడ్చల్ జిల్లా/బోడుప్పల్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : బోడుప్పల్ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 63లో ఉన్న డంపింగ్ యార్డుకు సంబంధించిన భూవివాదాలు,కోర్టు కేసుల పరిష్కారంపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన,పెండింగ్ కోర్టు కేసులు,భూసంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహించారు. పరిష్కారమైన కేసుల ఫైళ్లను కోర్టు ఉత్తర్వులతో సహా ప్రధాన కార్యాలయానికి పంపించాలని, పెండింగ్ కేసుల్లో న్యాయపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సుద్దకుంట నాలా అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అనుమతులు పొందాలని, గతంలో మంజూరైన రూ.96 కోట్ల ఎస్ఎన్డీపీ పనులకు సంబంధించి కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. బోడుప్పల్‌లో సమీకృత కూరగాయలు,మాంసాహార మార్కెట్ల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లపైనా సమీక్షించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతి కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం

దౌల్తాబాద్,అక్టోబర్ 22(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగిందని అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి వైద్య కళాశాల ఎంబిబిఎస్ సీట్లు సంపాదించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రతిభ కనబరచడం గ్రామానికి గర్వకారణమని అన్నారు.

ఆరేపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మేరమ్మ-ధనియాలు దంపతుల కుమారుడు బొమ్మ అనుక్ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. అదేవిధంగా సుమంజిగారి మమత-భాస్కర్ దంపతుల కుమార్తె సుమంజిగారి ఉదయశ్రీ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి వైద్య విద్యను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను



అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించడం విద్యార్థుల కృషికి, పట్టుదలకు నిదర్శనమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విద్యకు దూరం కాకుండా చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదలతో చదివి ఉన్నత విద్యలో రాణించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేదలకు అండగా నిలవాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహించడం, వారి విజయాలను గుర్తించి గౌరవించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ చదువుపై ఆసక్తి, పోటీతత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు,మాజీ సర్పంచ్ కరుణాకర్, కొత్తపల్లి ఉప సర్పంచ్ స్వామి,అఖిల రాజ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు దాతర్ పల్లి భాస్కర్,ఆర్గనైజర్ శ్రవణ్,బీఆర్ఎస్ నాయకులు మల్లేశం,అశోక్, గ్రామస్తులు ప్రశాంత్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.